16 పేజీలు అణా: | స్థాపితం 1930 | R. No. M. 3152

# జమీన్ రైతు

ఈ వారంలో—
1. నెల్లూరు మున్సిపాలిటీ.
2. యుద్ధం.
3. మార్కెట్టు.
4. జమీందారీల్లో బాధలు.
5. సినిమా న్యూస్.
7. వ్యాఖ్యలు.
6. ప్రేమాంజలి.

—సంపాదకుడు : నెల్లూరు వెంకటామానాయుడు.

సంపుటం 11 | శుక్రవారము : నెల్లూరు : 11—10—40. | సంచిక 41

## ఏదీ స్వతంత్రం?

ఈప్రశ్న వేసింది మహాత్మా గాంధీ కాదు. జార్జి బెర్నార్డుషా, సుప్రసిద్ధ ఆంగ్ల రచయిత.

ఇండియాకు స్వతంత్రం యివ్వండి అని కాంగ్రెసుసంస్థ అంటుంటే, అసలు నిజమైన స్వాతంత్ర్యం బ్రిటనులో వున్నదా అని బెర్నార్డుషా అంటున్నాడు.

ఈయనగారి అభిప్రాయంలో సామ్యవాదం అమలులోలేని పద్ధతిక్రింద నిజమైన స్వాతంత్ర్యం లేదు.

ఏ సందర్భంలో వీరిట్లా చెప్పవలసి వచ్చిందంటే—

ఇంగ్లండులో సుప్రసిద్ధ వైజ్ఞానికులు హెచ్. జి. వెల్సు, సి. ఇ. యం. జోడు, ప్రొఫెసరు లాస్కీ మున్నగువారు ఒక ప్రణాళిక తయారు చేసి, తాముదానిక్రింద సంతకాలుచేసి, బెర్నార్డుషా వద్దకు సంతకంకోసం పంపినారు.

నేనీ కాగితంమీద సంతకంపెట్టను అన్నాడు బెర్నార్డుషా. కారణమేమంటే ఆ కాగితంలో వ్రాసివున్నట్లు యుద్ధానంతరం ఆదర్శ ప్రపంచ నడవడికకు హామీ యిచ్చేదెవరు? బ్రిటిషు ప్రభుత్వంయిస్తుందా? బ్రిటిషు ప్రభుత్వం యివ్వకపోతే, వీళ్లంతా వాళ్లతరపున యుద్ధాశయాలు ఇవి అని ప్రచారంచేసే అధికారం వీరికెక్కడనుంచి వచ్చింది?—అని ప్రశ్నిస్తు, ధనికవాదము తలావొక వోటు, పార్టీపద్ధతిపై నడిచే పార్లమెంటు, ఈ తదంగమంతా అర్థంలేనిదికాదా? హిట్లరైతేనేం, ఎవరైతేనేం ఈ భండాలమంతా లేకుండా జేయడానికి? —అని కటువుగా పల్కినాడు.

అంటే బెర్నార్డుషా పంచమాంగదళ సభ్యుడా యేమి అని పాఠకులు అనుమానిస్తారేమో! కాదు.

బ్రిటిషుప్రభుత్వంవారు ఫలానా విషయాలను గమనించి నడుచుకోవాలె అని కవీశ్వరుడు హెచ్చరిక జేస్తున్నాడు.

—

## ముందు వ్యష్టి పిదప సమిష్టి సత్యాగ్రహం

———

### నెహ్రూ గర్జన.

——

ఆత్మగౌరవంగల ప్రతి భారతీయుడు ఏదో ఒక రూపేణ జాతీయ పోరాటానికి సహాయం చేయవలసివుంటుంది—అని హెచ్చరిస్తూ, సత్యాగ్రహంలో మొదట ముఖ్యులైన వ్యక్తులే పాల్గొన్నప్పటికి, పండీ సత్యాగ్రహంలోవలె నేతర్వాత ప్రజలంతా పాల్గొనవలసినట్లు ఏర్పడుతుందని గోరఖుపూరులో పండిత జవహరులాలు నెహ్రూగారు ఉపన్యసించినారు.

——

## రుమేనియాలో జర్మను సైన్యం

———

రుమేనియాలో కొన్ని సైనికపటాలములను చక్కగా తర్ఫీదు చేయడానికి, జర్మనీనుండి సైన్యం కొంత అక్కడికి వస్తున్నది.

రుమేనియా ప్రభుత్వంయొక్క పూర్తి అంగీకారంమీదనే జర్మను సైన్యాలు తరలివస్తున్నవట.

ఈసైన్యాన్ని సోవియటు రష్యా సరిహద్దులోకిమాత్రం పోకుండా, జాగ్రత్తగా కనిపెట్టి వుంటారట.

——

## ప్రిన్సు అబ్దుల్లా పెండ్లి

———

ఐరిషుజాతికి జెందిన ఇ. ఇ. బట్లరు ఓకానరు కన్యను, ఆఫ్ఘనుదేశపు రాజకీయ నిర్బంధితుడు ప్రిన్సు అబ్దుల్లా జబ్బల్పూరులో వివాహం చేసుకున్నాడు. గత శనివారంనాడు పెండ్లి జరిగింది. 1818 సం॥పు 3-వ రెగ్యులేషనుక్రింద ఇంటర్నీగా వుంచబడియున్నాడు. (ఇంటర్నీగా వున్నవాడు వూళ్ళోనే వుండవలె. ప్రత్యేక పర్మిషను పొందిగాని, వూరు విడిచిగాని పోకూడదు.)

——

## ఏమిటీ అన్యాయం

నెల్లూరు జైలులో, లాకప్పులోవున్న, శిక్షితులైన రాజకీయ ఖైదీలను, ఒక్కొక్కరిని బయటకులాగి లాఠీలతోనూ, చెప్పులతోనూ వార్డర్లు చాలామంది కలసి కొట్టినారట. ఇది జరిగింది సెప్టెంబరు 15 వ తారీకునట.

30 వ తారీకున ఖైదీలలో ఒకరైన కోయంబత్తూరు వాస్తవ్యులు రామయ్యగారు విడుదల పొంది, చెన్నపట్నంవచ్చి, అక్టోబరు 3 వ తారీకున పత్రికల్లో ప్రకటించారు.

జైలధికార్లు దీనికి జవాబుచెప్పుతూ, వుచ్చుకుండలుతీసి వార్డరుమీద ఖైదీలు తిరగబడినారుగనుక, కొంచెం జరిగినది అని అంటున్నారు.

రామయ్యగారి ప్రకటనప్రకారం, ఖైదీలను కొట్టినపుడు జైలరుగాని, సూపరింటెండుగానీ అక్కడ లేనేలేరట!

పై అధికార్ల ఎఱుకలేకుండా ఇదంతా జరిగినదా! నిజంగా ఏం జరిగింది? దీన్నిగూర్చి ప్రభుత్వం విచారిస్తారా?

——

## వ్యాఖ్యపై వ్యాఖ్య

———

### గవర్నరుగారి ప్రసంగం.

——

నెల్లూరులో మద్రాసు గవర్నరుగారిచ్చిన ఉపన్యాసంపై రాజాజీ గావించిన వ్యాఖ్యను ప్రకటించియున్నాము. దానిపై మళ్లీ వ్యాఖ్యగా వుద్దేశించి, అక్టోబరు 8-వ తారీకున చెన్నపట్నములో గవర్నరుగారు బహిరంగసభలో ఉపన్యసించినారు.

ఇండియాకు డొమినియను రాజ్య ప్రతిపత్తి యుద్ధానంతరం యివ్వబోతున్నదిగదా! అది ప్రజాతంత్రంకాదా!..అంటూ, ఈయుద్ధం ప్రజాతంత్రరక్షణ కోసమేనని, ఇది బ్రిటను యుద్ధమేకాక, ఇండియా యుద్ధంకూడానని గవర్నరుగారు చెప్పినారు.

——

## రెండవసారి పెండ్లాడితే శిక్ష

———

మొదటిభర్త వుండగానే మళ్లీ పెండ్లాడినందులకు, శ్రీమతి అక్కినేని శశిరేఖాదేవిగారికి, ఆమె రెండవభర్త అక్కినేని సూర్యప్రకాశరావుగారికి, ఏలూరులో 6 నెలలు కఠినశిక్ష విధింపబడినది. శశిరేఖాదేవిగారు ఏలూరులోని గవర్నమెంటు (స్త్రీల) ట్రెయినింగు స్కూలులో హిందీఅధ్యాపకురాలు. సూర్యప్రకాశరావుగారు గాంధీజాతీయ విద్యాలయంలో ఉపాధ్యాయులు

——

## శరత్ బోసుపై డిసిప్లినరీ చర్య

———

కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డువారు బెంగాలు కాంగ్రెసు నాయకులైన శరత్చంద్రబోసుగారిని కాంగ్రెసు అసెంబ్లీపార్టీనుండి తొలగించినారు. కాంగ్రెసుఆజ్ఞలను ధిక్కరిస్తు, ప్రవర్తిస్తు వచ్చినారుగనక ఇట్లా చేయవలసివచ్చిందని, కాంగ్రెసు పార్లమెంటరీబోర్డువారు ప్రకటిస్తున్నారు శాసనసభా సభ్యత్వానికి శరత్బోసును రాజీనామా యిమ్మన్నారు.

——

## జమీందారీలు పోయి అంతా రైత్వారీ గావాలి

మాజీ మద్రాసు గవర్నరు ఎర్స్కిను ప్రభువుగారి అభిప్రాయంలో జమీందారీలను ప్రభుత్వం కొనివేసి రైత్వారీగా మార్చివేస్తే మంచిది.

——

## బర్మా-చైనా రహదారి

బర్మా రోడ్డు తిరిగీ తెరవబడునని కామన్సుసభలో చర్చిలుగారు ప్రకటించినారు.

## దశారా విశేషాలు

### నెల్లూరు

ఇంతవరకూ నెల్లూరు శాంతంగానే వున్నది. పోలీసుబందోబస్తు పూర్తిగా వున్నది.

పులివేషాలు హిందువులువేయడానికి కలెక్టరుగారు పర్మిషను యివ్వలేదు. అందును గురించి రికార్డంతా దాఖలుచేస్తే, పై అధికార్లకు పంపినామనట, పర్మిషను వస్తే, వచ్చేసారినుండి వేసుకో వచ్చునని కలెక్టరుగారు హిందూ నాయకులకు సమాధాన పూర్వకంగా చెప్పినారట.

### ఇందుకూరుపేట.

ఇందుకూరుపేటలో అక్టోబరు 9 దిన హిందువులు పులివేషాలువేసి వీధుల్లోకి వస్తుంటే, దానికి అభ్యంతర పెట్టుతూ మహమ్మదీయులు బయలుదేరినారు. లోకల్ పోలీసువారు ఎంత ప్రయత్నించినా, చివరకి కొట్లాటజరిగిందట. కొందరికి గాయములు తగిలినవట. సబ్ యిన్స్పెక్టరుగారికికూడా తలపైన గాయంతగిలిందట.

నెల్లూరునుంచి రిజర్వు, సర్కిలు, ఇంకా పై అధికార్లు అక్కడికిపోయి తిరిగివచ్చినారట.

——

# మాల్టా దీవి: ★ ★

ఆఫ్రికాలోని బ్రిటిషు సామ్రాజ్యానికి ఒక ఆయువుపట్టు. ఇటలీదృష్టి దీనిమీద ప్రసరించింది. ఈదీవి స్వాధీనము కావడం ఇటలీ సామ్రాజ్య భవిష్యత్తుకు ముఖ్యావసరము. ఆఫ్రికా రంగపు యుద్ధంలో మాల్టాపైనజరిగే ఇటాలియన్ బ్రిటీషురాయలువిమానాలు ద్వంద్వయుద్ధం మెచ్చుకోదగ్గది.

---

ఇది మధ్యధరాసముద్రములో ఒక చిన్నదీవి ఇటలీకి చాలదగ్గరలోవున్నది. దీని చిన్నదైనిమా పరిష్కరింపబడవలసిన సమస్యలు చాలవున్నవి.

ఇటలీదేశం యుద్ధంలో దిగబోయేముందు మాల్టాపై బాంబులు వేయడం ప్రారంభించింది. ఇటలీదేశము పంచమాంగదళ (Fifth Column కుటలను పన్నుకోడానికి తగునైన ప్రదేశం మాల్టా. అందుచే ఇటలీ బలవంతమయ్యే కొలది మాల్టాను విశ్వప్రయత్నము చేసిఅయినా లొంగ దీసుకోడానికి ప్రయత్నపడుతుంది.

ఇటలీదేశానికి సమ్మెంలోనే వుంది మాల్టా.

అందుచే ఇటలీ ప్రభుత్వ ప్రచారకులు ఇచ్చట వారిష్టమొచ్చినట్లు ప్రచారాన్ని సాగించటానికి వీలున్నది. బాంబులు వేయాలన్నాగూడ ఎంతో ప్రయత్నం మవసరంలేదు. చాలదగ్గిరుండడంచేత, ఇటలీ లిబియా, సిసిలీ, పాంటెలేరియా దుర్గముల నుండికూడ బహుసులభముగా మాల్టాపై బాంబులు వేయవచ్చును. ముసోలినీ తాటస్థ్య విధానాన్ని అనుసరిస్తున్న రోజులలో ఒకదఫా ఇలా అన్నాడట. "ఇటాలియన్ విమానదళం మాల్టాను 4 గంటలలో వశపరుచుకోనగలదు"

## పరిపాలనా విధానం.

గత ప్రపంచ యుద్ధానంతరం 1919 లో మాల్టా ప్రజలయొక్క యుద్ధసహాయములకు మెచ్చి బ్రిటీషు ప్రభుత్వమువారు "సెమిడొమినియన్ స్టేటస్" నిచ్చారు. దానిప్రకారం అచ్చట లోయరు హవుసు, సెనేట్ అను రెండుభాగములు గలిగిన ఒక పార్లమెంటు ఏర్పరుపబడింది. లోయరు హవుసు సభ్యులు ప్రజలచే ఎన్నుకోబడేవారు. సెనేట్‌లో సభ్యులు ముఖ్యమైన ప్రజాసంస్థలచే ఎన్నుకోబడ్డారు.

బండి సరిగాసాగలేకపోయింది. ఈప్రభుత్వం చల్లగా, నెమ్మదిగా పరిపాలించజాలకపోయింది. రెండుహావుసులకు గవర్నరుకు ఎన్నో విద్వేషాలు గల్గినవి. 1933 లో ఆ పార్లమెంటు అంత్యమయింది. ప్రభుత్వం మారాలిసొచ్చింది.

## చర్చి గొడవ.

ఈగొడవ ఇట్లుండే చర్చి (క్రైస్తవ దేవాలయం) గొడవ ఒకటి బయలుదేరింది. దీనికి పూర్వకథ యిది. నెపోలియన్ యుద్ధసన్నాహం చేసినప్పుడు ముందుగా మాల్టాలోని చర్చివారు నెల్సను, అతని నౌకాదళాన్ని ప్రాన్సుమీద తిరగబడడానికి ఆహ్వానించియుండిరి.

1929 లో బ్రిటీషువారిపైనన్నే క్రైస్తవ మతగురువులు రాజ్యరుద్ధ ప్రయత్నించారు. అందువల్ల బ్రిటీషువారికి, చర్చికి అనేక కలహాలేర్పడ్డాయి. చర్చివల్ల ఇంకా ఇతర విధములయిన చిక్కులుగూడ ఏర్పడ్డాయి. దీని పర్యవసానంగా బ్రిటీషువారు ఇదివరకివ్వబడియుండిన సెమి డొమినియన్ స్టేటస్‌ను తాత్కాలికంగా రద్దుజేసి దీనిని సేనగా తమ పరిపాలనక్రిందనే తీసుకొన్నారు.

## భాషాసమస్య.

మాల్టాదీవిలో 3 రకాల భాషలున్నాయి. అరేబిక్, ఇటాలియన్, ఫోనీషియన్ ఇవన్నీ కలిసిన భాషను మాల్టీస్‌అంటారు. దేశంలో సాధారణంగా అందరూ ఈభాషే మాట్లాడుతారు.

భాషలో ఇంకొక తమాషా ఏమిటంటే స్కూళ్లల్లోగాని, ఆఫీసుల్లోగాని ఇంగ్లీషుభాష ఇటాలియన్‌భాష రెండు పరస్పర విరుద్ధాలు.

ఒకచిన్న ఉదాహరణం చూడండి. ప్రథమంలో ఒక బిడ్డను మాల్టీస్ స్కూలులో చేర్చారు. చిన్నచిన్న క్లాసులంతా ప్యాస్ అయినతర్వాత పెద్దక్లాసులలో ఇటాలియన్ భాష నభ్యసింపవలెనా? లేక ఇంగ్లీషును అభ్యసింపవలెనా? అనే చర్చవచ్చింది. ఇటలీదేశస్థులంతా 2 భాషలు కావలసిందేనని ఆందోళన చేసారు. కాబట్టి మళ్లీ పరిపాలనా విధానంలో మార్పులు జరుగవలసి వచ్చినవి.

1924 లో మాల్టీస్ భాషను "లాతోర్టు" లలో ఉపయోగించవచ్చునని ఒక చట్టం చేయబడింది. ఇటాలియన్ న్యాయవాదులు దీన్ని నిరసిస్తూ సమ్మెచేసారు.

ఆ ఆందోళనలో మాల్టాలోని కార్మికబృందం అంతాగూడా పాల్గొని "మాల్టాదినము" ను దీనిలో అనేక ప్రదేశాలల్లో జయప్రదంగా జరిగి ఆవుద్యమానికి తోడ్పడ్డారు.

నిజస్థితిలో నాటికి 80 వంతులు మాల్టీస్ భాష మాట్లాడువారు. ఇటాలియన్ భాష మాట్లాడేవారు కొద్ది విశ్వవిద్యాలయాల్లో పుస్తకాలన్నీ ఇంగ్లీషుభాషలో వ్రాయబడివుండినను పాఠములన్నీ ఇటలీ భాషలోనే బోధింపబడుచుండేవి.

బ్రిటీషువారీదీవిలో చాలాగొప్ప మిలిటరీ బందోబస్తు చేసివున్నారు. దీన్ని ఛేదించడం శత్రువుకు సులభసాధ్యంకాదు. కాని ఇటలీ దాన్ని ఛేదించడానికి విశ్వప్రయత్నం చేస్తున్నట్టు కనబడుతున్నది. బ్రిటీషు రాయలు విమానాలు ఇటాలియన్ దాడిని తీవ్రంగా ఇంతవరకూ ఎదుర్కొంటూనే వున్నవి. ఇకముందు ఏమగునో జయాపజయాలు ఎవరి వశమో ఎరుగ శక్యము కాదు. కాని బ్రిటిషు సంరక్షణసన్నాహ కర్తలు మాల్టాదీవిలోని బ్రిటిషు బందోబస్తు శత్రుదాడిని జయప్రదంగా ఎదుర్కొనగలుగునని విశ్వసిస్తున్నాము.

---

## పంజాబ్ ఋణనివారణ బిల్లు

పంజాబు శాసనసభలో ఆమోదింపబడిన వ్యవసాయ సంబంధమైన చట్టాలలో ఒక ముఖ్య చట్టమైన ఋణనివారణబిల్లు వైస్రాయి ఆమోదాన్ని పొందింది.

---

## అమాయకపు ప్రజలపై బాంబులు.

నిరసన సభలు జరపాలె.

నెహ్రూగారి ప్రకటన.

అంతర్జాతీయ శాంతి ఉద్యమానికి ఎగ్జిక్యూటివ్ సెక్రెటరీ (చైనీస్ సెక్షను)గారు నెహ్రూగారికి ఈ క్రింది విధంగా ఒక మనవిని పంపారు:

"యూరపు దేశంలోగాని, చైనా దేశంలోగాని అమాయకపు ప్రజా సముదాయముపై బాంబులు ప్రయోగించడం చాల చింతనీయము. అమానుషాయుధాలకు గురిఅవుతున్న బాధితులకు మా సానుభూతిని అందచేస్తున్నాం. ప్రపంచమంతా కలసి ఇట్టిది జరుగకుండా ఆందోళన చేయాలె"

నెహ్రూగారు వారికి జవాబిస్తూ ఈ క్రింది విధంగా పత్రికా ప్రకటన చేశారు.

చైనాలోని మన స్నేహితులయొక్క మనవిని భారతీయులకు తెల్పుటకు సంతసిస్తున్నాను! భారతీయులు ముఖ్యంగా పట్టణవాసులు ఈ విషయాన్ని గురించి నిరసనదినాన్ని జరిపెదరని విశ్వసిస్తున్నాను. అమాయక ప్రజలపై బెర్లిన్‌లోగాని, చుంకింగ్‌లోగాని, లండన్‌లోగాని ఎచ్చటగాని బాంబులు వేయడం ఘోరమైన దుర్మార్గమే.

అక్టోబరు తే 15 దీ నిరసనసభలు జరపాలె. మేము అహింసాసిద్ధాంతాన్ని అనుసరిస్తున్నామని మరల వక్కాణిస్తాము. చైనావారు ఈదుర్మార్గములను గురించి నిరసనసభలు జరుపమని భారతీయులను కోరడం న్యాయమే"

---

## నల్లమేకల పల్లె.

కర్నూలుజిల్లా నల్లమేకలపల్లెలో సెప్టెంబరు తే 24 దీన ఒక బహిరంగసభ జరిగింది. శ్రీ పూదొడ్డి కాశయ్యగారు అధ్యక్షత వహించిరి. శ్రీ యస్. సంగమేశ్వరరెడ్డిగారు ప్రస్తుత రాజకీయ విషయములను గురించియూ, యుద్ధ పరిస్థితుల వలన రైతులకు కలిగిన చిక్కులను గురించియూ తమ వుపన్యాసంలో విశదపరిచిరి.

కె. రామయ్య,
కార్యదర్శి.

---

## గాంధీజయంతి ఉత్సవాలు

గాంధీ జన్మదిన సందర్భంలో గాంధీ జయంత్యుత్సవాలు కడప, వెల్లటూర్లపల్లె, పుదూరు అగ్రహారం, వరికె తాలూకా మారెళ్ల, కొణకంచిలలో జయప్రదంగా జరిగినవని మాకు వార్తలు వచ్చినవి. —జ. రై. సం

## నెల్లూరు సివిల్ లిబర్టీస్ యూనియను.

అక్టోబరు ఆరవతారీకున, ఘోషాపద్ధతిని విడ విస్తూ ఒక తీర్మానాన్ని దేవాలయములకు హరిజన ప్రవేశాన్ని కోరుతూ మరొక తీర్మానాన్ని ఈయూనియనువారు ఆమోదించారు.


ఒక కప్పు టీ తో



నూతనోత్సాహము పొందుము

★

'టీ' మేలయిన పానీయమని ప్రశంసింపబడినది. నర్సూస్ టీ అన్ని పానీయములలో శ్రేష్ఠమయినది.

★

నర్సూవారి ప్యాకింగులలో మేలురకము దొరకు కలదు. ప్యాకింగులు, వెలలు అతి సరసమయినవి.

నర్సూస్
మాన్యుఫాక్చరింగ్ కో.
సేలం

దక్షిణ ఇండియా అంతటను బ్రాంచీలు కలవు.
ఉల్లాసమునిచ్చు ఉత్తమ పానీయము.

T.G.N. 2

విచ్చేయుచున్నది!
భూకైలాస్
(తెలుగు)

# ఋణచట్టం.

## హైకోర్టు తీర్పులు.

"శిస్తుబాకీకి వ్రాసియిచ్చిన ప్రాంసరీ నోటు అసలుబాకీ అనే అర్థమే"

ఎస్టేటుల్యాండుయాక్టు అన్వయించే ఒకరైతు లోగడ ఫసలీల శిస్తుబాకీకి జమీందారుకు ప్రాంశెరినోటు వ్రాసియిచ్చినాడు. ఆ ప్రోనోటును బట్టి జమీందారు దావాజేసి డిక్రీ పొందియుండెను. సదరు డిక్రీబాకీ 1345 కు లోబడి శిస్తుబాకీ కాబట్టి 1346-47 ఫసలీలశిస్తు కట్టినచో 1345 ఫసలీకి వెనుకటి బకాయిలన్నీ రద్దుఅగును అని ఋణచట్టంలో ఉందికాబట్టి 19 సె॥ ప్రకారం డిక్రీని సవరించమని పిటీషను పెట్టగా క్రిందికోర్టువారు రైతువాదాన్ని అంగీకరించిరి.

రివిజను మీద హైకోర్టువారు ప్రాంశెరినోటు వ్రాసియిచ్చినవెంటనే అసలు బాకీక్రింద మారుతుంది కాబట్టి శిస్తుబాకీ అని అన్వయించడనియు ...వున వడ్డీవిషయంలో ఋణచట్టప్రకారం తగ్గించవలసిందే. కాని అసలుబాకీ తగ్గిపోదనియు తీర్పుయిచ్చిరి.

మా విమర్శ:

ఇంతకుముందే వసూలుకాలేదు. కాబట్టి లెక్కమీదఉన్నా ప్రోనోటుగాఉన్నా అదిశిస్తుబాకీయే కాబట్టి తప్పకఋణచట్టప్రకారం పూర్తిగా పోయితీరాలె. శిస్తుబాకీకి రైతువద్ద జమీందారువ్రాయించుకొన్న ప్రాంసరినోటు మరొకరికి న్యాయంగాఇంతకుముందే ట్రాన్సుఫరు అయివుండి ట్రాన్సుఫరుదారు ఆమొత్తాన్ని జమీందారుకు చెల్లియుంటే అలాంటప్పుడు మధ్యలోఉన్న ట్రాన్సుఫరుదారు చెడిపోవడమా అనే ప్రశ్నవస్తే దాన్ని ఇంకా ఆలోచించవచ్చుగాని శిస్తుబాకీకి జమీందారే ప్రోనోటు వ్రాయించుకొని అది నిల్వలోఉన్నప్పుడు ఋణచట్టంఅన్వయించదు. అంటే అది మేం ఒప్పుకోము. శాసనాధికారుల యొక్క అభిప్రాయము. శాసనము యొక్క అర్థము చెప్పవలసిన విశాల భావాలు గల కోర్టులు యీలా నిర్ణయిస్తే ఇక చట్టం సవరణ చెయ్యాలిసిందేగాని వేరు గత్యంతరం ఏముంది?

ఈ తీర్పు చాటున మా వెంకటగిరి ఎస్టేటు ఏమైనా చలాయిస్తుంది.

—జమీన్‌రైతు.

## కలెక్టరు కారు కాలింది

అనంతపురంజిల్లా కలెక్టరుగారి కారు ఈనెల 2 తేదీన ఫుడ్ తలుపులు లేసివున్నందువల్ల ఎట్లో అగ్నిపుట్టి పూర్తిగా కాలిపోయింది. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజాతంత్రంకోసం బ్రిటన్ పోరాడుతున్నదా?

### గవర్నరుగారికి రాజాజీప్రశ్న.

మద్రాసు గవర్నరుగారు నెల్లూరు పురమునందు గావించిన ఉపన్యాసములోని కొన్ని అంశములను గురించి విమర్శిస్తూ రాజాజీ అక్టోబరు 5 వ తేదీ ఒకపత్రికా ప్రకటన చేసినారు. (సెప్టెంబరు 30 తేదీన నెల్లూరు పురమందిరంలో జరిగిన బహిరంగసభలో యుద్ధ సన్నాహమును గూర్చి గవర్నరుగారు ఉపన్యసించినారు)

రాజాజీయొక్క ప్రకటనసారాంశం ఇది.

బ్రిటిష్‌ప్రభుత్వం ప్రజాతంత్రాన్ని రక్షించడానికి యుద్ధంలో దిగిందని గవర్నరుగారు అంటున్నారు. బ్రిటిష్ ప్రజాతంత్రాన్ని రక్షించడానికి బ్రిటిష్ ప్రభుత్వం పూనుకొంటున్న మాట వాస్తవమే. లేదా, లేదనుకుంటున్నా కొన్ని ప్రజాతంత్ర రాజ్యాలను కాపాడడానికి పూనుకొనియుండవచ్చు. అంతమాత్రంచేత ప్రజాతంత్రం కోసమే బ్రిటన్ పోరాడుతున్నదని చెప్పడానికి వీలులేదు. ఇండియా ప్రజలకు ఆమాటలు అర్థం కావు. ఎందువల్లనంటే ఇండియాలో ప్రజాతంత్రాన్ని బ్రిటన్ ఎదుర్కొంటున్నది.

కొన్ని రాజ్యాలు స్వదేశంలో ప్రజాతంత్ర పద్ధతిని పరిపాలిస్తూ ఆదేశాలే ఇతర దేశాలపై అధికారం చెలాయిస్తున్నాయి. కొందరు నియంతలు ఆ ప్రజాతంత్ర రాజ్యాలపై దండయాత్రలు సాగిస్తున్నారు.

ఇటువంటి సందర్భంలో తమ దేశంలోవున్న ప్రజాతంత్రాన్ని రక్షించుకోడానికి ఆయాదేశాలు పూనుకోడం సహజమే. అంతేకాని అసలు ప్రజాతంత్ర సిద్ధాంతాన్ని రక్షించడానికే వారు పోరాడుతున్నారని చెప్పడానికి వీలులేదు.

## నిర్బంధ వసూళ్లు.

నిర్బంధంగా యుద్ధచందాలు వసూలు చేయవద్దని గవర్నరుగారు ప్రకటించియున్నారు! ఈ ప్రకటన జిల్లాకలెక్టరులకు వినబడిందా? లేదా? రామనాడ్, మధుర, వంటి ప్రసిద్ధమైన జిల్లాలతోపాటుగా కర్నూలు, సేలం జిల్లాలు చందా లిస్టులో ముందుగావస్తుండటే నిర్బంధం వున్నదీ, లేనిదీ మనదేశపరిస్థితులు, ఇక్కడి సర్కారుద్యోగుల చర్యలు తెలిసినవారికి తెలియకపోదు.

## హెచ్చరిక.

నీడలవద్దకు వసూలుచేసే ఈ పద్ధతివల్ల ఎంత వస్తుంది ఎంత పోతుంది. యుద్ధానికి కావలసిన బ్రహ్మాండ ప్రయత్నమంతా జయప్రదంగా జరుగడానికి నిజమైనమార్గం వేరేవున్నది.

ఆ మార్గాన్ని అనుసరించడానికి కాంగ్రెసువారు బ్రిటీషు ప్రభుత్వానికి అవకాశం కల్పించినారు. కాని లాభంలేకపోయింది. చేతులారా ఆ అవకాశాన్ని బ్రిటీషుప్రభుత్వం జారవిడిచింది.



అక్టోబరు 25 వ తేదీన

అఖిలాంధ్ర దేశమునందు విడుదల కానున్నది

జయా ఫిలిమ్సు వారి

జీవనజ్యోతి

నటీనటులు:-
కృష్ణవేణి.
నారాయణరావు.
కమలాదేవి.
కుంపట్ల.




For Particulars Apply to:
JAYA FILMS Ltd., Mylapur, Madras.

సకలుమందులను చూచి

మోసపోకుడు.

40 సంవత్సరములుగా ప్రఖ్యాతి

జెందిన దివ్యామృతము




అ మృ తాం జ న ము





తామర మందు

సకలవిధములైన చర్మ


వ్యాధులను రెండే పూతలతో

నిర్మూలము చేయును












డోంగ్రేగారి

బాలామృతము

బలహీనమైన బిడ్డలకు

పుష్టియున్ను బలమున్ను

ఆరోగ్యము నిచ్చును.






సుప్రసిద్ధములగు మా 250 రకముల మందులను, ఔషధములను, మా పేటెంటు మా గ్రంథములును, "సుధ" యనెడి మా మాసపత్రికయు ప్రతిగ్రామమునందలియు, మా ఏజెంట్లవద్ద కూడ దొరకును.—

డాక్టరు. శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి

బెజవాడ (లేక) రాజమండ్రి.






ప్రపంచ ప్రఖ్యాతిచెందిన "విక్టోరియా" రిస్టు వాచీలు

మా మెంటు 18 క్యారెటు, గోల్డన్ కేసు చేంగడియారం. గుండ్రం లేక నలుచదరం, లేక ఒవలు రు 7-15-0. నెం 2 గుండ్రని గోల్డన్ కేసు రు 5-15-0. నెం 4. క్రోమియం గుండ్రనిది రు 4-12-0 నెం 2. లేడీసు పాకెటు గడియారం రు 3-0-0. అన్నీ లీవరే - సరియైన టైము - 5 సం॥ గ్యారంటీ. వి. పి. ఖర్చులు వేరే.

Wel ingdon Watch Co (Z) Matunga, Bombay No. 19



మోసపోకుడు.




చూచికొనుడు.

అనేకాంగ్లాయుర్వేద డాక్టరు లామోదించిన

వైద్యం పెంచల నారసింహుని

పెంచల్స్ చర్మరంజన్ (రిజిష్టర్డ్)

ఇచ్చట ఒక్కపూతలో తామర, తీట, గజ్జి, ఎంగిలిచిడుము, కరపాలి, చిలిపిగుల్లలు, కాళ్ల పగుళ్లు మొదలగువానిని పోగొట్టును. నూరు మంది కన్న సొమ్ము వాపసు. ఒక డబ్బీ 0—4—0

చర్మరంజన్ డిపో., (రిజిష్టర్డు)

ట్రంకురోడ్డు - నెల్లూరు.



V. VENKATASUBBIAH NAIDU & SONS

BOOK SELLERS & STATIONERS • NELLORE.



# యుద్ధం-

### హిట్లర్ ముసోలినీ సంభాషణలు:

నియంతలిద్దరూ బ్రెన్నర్ కనుమవద్ద సమావేశమై జర్మనీ ఇటలీల భావి కార్యక్రమాన్ని గూర్చి దీర్ఘాలోచనలు చేసినారు, వారేమి మాట్లాడుకొన్నారో దాని వివరములు ఇంతవరకూ బహిరంగంగా తెలియలేదు. కాని మధ్య ప్రాచ్య ప్రాంతమునందు ఇద్దరూ కలసి యుద్ధసన్నాహం చేసి ఈజిప్టును పూర్తిగా స్వాధీనం చేసికొని అక్కడనుంచి ఆఫ్రికాలోకి చొచ్చుకోడానికి కావలసిన సన్నాహములను గురించి వీరువురు ఆలోచించి వుంటారు. అదీగాక గ్రీసు దేశం విషయంలో ఏప్రకారంగా నడుచుకోవాలో ఆ సంగతి కూడా వారు చర్చించివుంటారు.

ఈజిప్టుమీదికి రావడానికి మధ్య ప్రాచ్యములో గట్టిగా కాలు నిల్పడానికి గ్రీసు దేశం స్వాధీనమైతే మంచి అవకాశం కల్పిస్తుంది. ఇప్పటికే అల్బేనియాలో గ్రీసు దేశపు సరిహద్దులవద్ద ముసోలిని తన సైన్యములను సమీకరణం చేసియున్నాడు. అందువల్ల ఆసంగతిని గూర్చి ముఖ్యంగా హిట్లర్ ముసోలినీలు మాట్లాడికొని వుంటారని భావించవచ్చును.

### స్పెయినుకు సూనర్ గారి తిరోగమనం:

బర్లినువెళ్లి, పిమ్మట రోమునగరంవెళ్లి, తిరిగీ సూనర్ గారు స్పెయినుకు వచ్చినారు. వీరెందుకు వెళ్ళిందీ అక్కడ ఏమిమాట్లాడిందీ ఇంతవరకూ ఎవ్వరికీ స్పష్టంగా తెలియలేదు. తమతో బాటుగా పూర్తిగా యుద్ధంలోకి దిగవలసిందనీ, అందుకుగాను, సామ్రాజ్య పంపిణీలో యథావిధి స్పెయిన్ దేశానికికూడ సత్కారం జరుగుతుందనీ, సూనర్ గారికి నియంతలు చెప్పివుంటారని తోస్తున్నది.

### జపాన్ ప్రధాని ప్రకటన:

యూరపు నియంతల మిత్రుడైన జపాను ప్రధాని కొనోయీ జపానుయొక్క విదేశీయ సంబంధములను గూర్చి ప్రకటిస్తూ, కమ్యూనిసం, అంటే జపానుకు గిట్టకపోయినా, ఇప్పట్లో రష్యాతో ఏ విధమైన తగాదా జపాను కలుగజేసికోదలుచుకోలేదని చెప్పినారు.

అమెరికాతోగూడ తమకేలాటి తగవులేదని కనోయీగారన్నారు. ఆసియాలో జపాను స్థానాన్ని అమెరికా గుర్తించి ప్రవర్తిస్తే అమెరికాతో అన్నివిధాలా స్నేహభావంతో సంచరించడానికి జపానుకు ఏలాంటి అభ్యంతరమూ లేదన్నారు.

### అమెరికా రక్షణసన్నాహం:

జపాన్ హడావుడి అమెరికాను ఆందోళన పరుస్తున్నది. అమెరికాదేశం పసిఫిక్ మహాసముద్రంలో గొప్ప రక్షణసన్నాహాలు చేయడానికి ప్రయత్నపడుతున్నది.

అట్లాంటిక్ మహాసముద్రంలోగూడ రక్షణ సన్నాహాలు అమెరికా సాగిస్తున్నది. ఇదివరకన్నా ఎక్కువగా అమెరికా ప్రజాభిప్రాయం బ్రిటనుకు అమెరికా సహాయం చేయవలెననే సూచనకు అనుకూలంగా ఉంటున్నది.

### థాయ్‌లాండ్ తగాదా:

థాయ్‌లాండ్ (సయాం) ఇండోచైనావద్ద సరిహద్దు ప్రాంతాలను కోరింది. వాటికోసరం ఇండోచైనాలోని ఫ్రెంచిప్రభుత్వంతో తగాదా పెట్టుకొన్నది. ఇదంతా జపాన్ వాండ్ల ప్రేరేపణవల్ల చైనా చేస్తున్నదని ఒకవదంతి పుట్టింది. ఇది పట్టి అబద్ధమని థాయ్‌లాండ్ అధికార్లు ప్రకటించారు. ఆతరువాత కొంతకాలం మాట్లాడక పూరుకొని మళ్ళీ ఫ్రెంచిప్రభుత్వాన్ని తొందర చేసినారు. ఫ్రెంచిప్రభుత్వం వారికోర్కెను నిరాకరించిందని వార్తలు తెల్పుతున్నవి.

### రుమేనియాలో రాజకీయ పరిస్థితి:

లక్షమంది ఐరన్ గార్డ్సు బ్రహ్మాండ ప్రదర్శనం బుఖారెస్టు నగరంలో జరిగింది. మైకేలు రాజుగారక్కడికి వచ్చారు. ప్రధాని ఆంటనెస్కూ- హోరియాసిమా అక్షరాజ్యాలు (జపాను, జర్మనీ, ఇటలీలు) ఆశయాలను గురించి వాటితో రుమేనియాకుగల గాఢసంబంధాన్ని గురించి ఉపన్యసించినారు. ఆ ప్రదర్శనానికి ఇటలీ, జర్మనీ ప్రతినిధులు వచ్చినారు. బ్రిటిషు రాయబారి ఆహ్వానింపబడలేదు.

ఇప్పటి రుమేనియా ప్రభుత్వంమీద దేశంలోగాని ఇతరత్రాగాని, తిరుగుబాటును లేవదీసే ప్రయత్నాలు చేసినచో అతికఠినముగా శిక్షింపబడుదురని ప్రధాని ఆంటనెస్కూ హెచ్చరికగావించినాడు.

### ఆంగ్లో-జర్మన్ యుద్ధం:

బ్రిటిషువారు బెర్లిన్ పైనను, జర్మనీవారు లండన్ పైనను బాంబులవర్షం కురిపిస్తున్నారు.


పరస్పర విరుద్ధ వార్తలు- ఇంగ్లండుమీద ఆఖరుదాడికి హిట్లరు సన్నాహం పడుతున్నాడని ఒకవార్త. దానికి తాత్కాలికంగా వాయిదా వేసుకొన్నాడని మరొకవార్త వస్తున్నవి.

---


మీరు కాదనగలరా?

కష్టాలలోపడి కొట్టుకొంటూవున్నవారే ధర్మవిజయానికి కారకులౌతారు. ఆమె దారిద్ర్యంలోపుట్టింది. అవినీతివాతావరణంలో పెరిగింది. కాని ఆమె

ధర్మపత్ని




బుకింగు వివరములకు: ఫేమస్ ఫిలింస్ సర్క్యూట్, నెల్లూరు.

# సినీ న్యూస్:

---

### వై. వి. రావు.

రాయల్ టాకీస్‌వారి తమిళచిత్రం 'సావిత్రి'ని డైరెక్టు చేయడానికి శ్రీ రావుగారు 7వ తేదీ కలకత్తాకు ప్రయాణమైనారు. రావుగారు సత్యవంతుడుగాను, శాంతఆప్టే సావిత్రిగాను అందులో నటిస్తారట. విజయదశమినాడు ప్రారంభోత్సవం.

★

### పోతన.

సారథివారి మూడవచిత్రం "పోతన"కు త్వరలోనే ప్రారంభోత్సవం జరుగుతుందట.

★

'తారాశశాంకం' అనేచిత్రం ఆర్. ప్రకాష్ గారి డైరెక్షన్ క్రింద చురుకుగా షూట్ చేయబడుతున్నది.

★

నవ మాసములు నిండినవి విశ్వమోహినికి. నవంబరు 9వ తేదీన విడుదల అవుతుందని తెలుస్తున్నది.

★

"భూ కైలాస్" త్వరలో విడుదలవుతుంది.

★

### రూజువెల్టుసతి సినిమాస్టార్!

నాజీల దురంతాలను తెలిపే "వెస్టర్ హాల్" అనే ఇంగ్లీషుఫిలింలో అమెరికా అధ్యక్షుడైన రూజువెల్టుగారి భార్య నటిస్తుందని టైమ్సుపత్రిక వ్రాస్తున్నది. ఆఫిల్ముకు అమెరికా రైట్సు ఆమె కుమారుడు జమ్మీ రూజువెల్టు కొన్నాడట.

★

### పెళ్లీలేదు గిళ్లీలేదు

---

కుమారి కాంచనమాల పెండ్లిని గూర్చి "విడుదలై" పత్రికలో ఒక వార్త ప్రకటింపబడ్డది. దాన్ని ఆధారం చేసుకొని పువ్వులు, కాయలు పుట్టినవి.

విచారిస్తే పరిశుద్ధమైన కల్తీలేని నిజమైన అబద్ధమని రూఢిగా తెలుస్తున్నది.

---

### గూడూరులో సూత్రయజ్ఞం ఖద్దరుప్రచారం

---

గాంధిజయంతిలో గూడూరునందు మహిళా సంఘంవారు రాట్నపుపోటీ సల్పిరి. పోటీలో సంఘమున్న గృహిణులందరు పాల్గొనిరి. అధ్యక్షురాలగు శ్రీయుత్తుంరెడ్డి చెంచుకృష్ణమ్మగారి అధ్యక్షతక్రింద సాయంకాలం పౌరసభజరిగి అందున గాంధి మహాత్మునికి కానుకగా ఖద్దరునూలు 7100 గజములు వడికి సమర్పించ కొంతమంది ఖద్దరు అభిమానులు దీక్షబూనిరి.

—ఒక విలేఖరి.

---

### యుద్ధ లాటరీ టిక్కెట్లు

---

వాలాజాలో జిల్లానుండీ అమ్మబడ్డ యుద్ధలాటరీ టిక్కెట్లను తే 5-10-40 దీ ఒకకోర్టులో శ్రీ వేదాంతాచార్యగారి కుమార్తె చేత లాటరీ తీయించారు. మొదటి బహుమానం బంగారు గోల్డువాచ్ గెలుపు శ్రీ దువ్వూరు నారాయణ రెడ్డిగారికి వచ్చినది. రెండవబహుమానం ఒక రిస్టువాచ్. ఇది పొన్నలూరు లక్ష్మీనరసా రెడ్డిగారికి వచ్చినది.

---


'నాకు మహోపకారం జరిగింది సుమా!' —తండ్రి.

'నాన్నను ధ్వంసంచేసినవాని కొడుకు నా ప్రియుడు' —కుమార్తె.

ఈరెండు ప్రధానాంశములమధ్యా "విశ్వమోహిని" కథ. వడివడిగా పరుగులెత్తుంది




షూటింగు పూర్తి అయింది

వివరాలకు: శ్రీ జగదీశ్ ఫిలిమ్సు, 11, అరమ్సురోడ్డు, కీల్‌పాక్, మద్రాసు.


... Zamin Ryot Power Press, 148 Danduvari St. Nellore,